మొక్కలపై పర్యవేక్షణ ఏదీ?

- గతంలో కంఠేశ్వర్ బైపాస్ రోడ్డుకిరువైపులా 'హరితహారం' మొక్కలు నాటిన అధికారులు
- ప్రస్తుతం పిచ్చిమొక్కలు చుట్టూ పెరగడంతో ఎదగని వైనం



కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో హరితహారం మొక్కల చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు



ఎండిపోయిన హరితహారం మొక్కలు

నిజామాబాద్ రూరల్: నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డుకు ఇరువైపులా కొన్నేళ్ల క్రితం అధికారులు హరితహారం మొక్కలు నాటారు. కానీ వాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో చుట్టూ పిచ్చిమొక్కలు పెరగడంతోపాటు అపరిశుభ్రత నెలకొంది. దీంతో హరితహారం మొక్కలు ఎదగలేకపోతున్నాయి. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

వెయ్యికి పైగా మొక్కలు..

నగరంలోని గూపన్‌పల్లి శివారులోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు మాధవనగర్ ఆర్వోబీ పనులు జరిగే వరకు సుమారు దాదాపు వెయ్యికి పైగా హరితహారం మొక్కలను అధికారులు నాటారు. పోయిన ఎండకాలంలో నీరందక అందుల్లో కొన్ని చెట్లు చనిపోయాయి. ప్రస్తుత వర్షకాలంలో కురిసిన వర్షాలకు వాడిపోయిన మొక్కలు మళ్లీ చిగురించాయి. కానీ మొక్కలు ఎదగకుండా వాటి చుట్టు పిచ్చి మొక్కలు, గడ్డి జాతి మొక్కలు మొలిచాయి. దీంతో గత సంవత్సరంలో ఎలా పెట్టిన మొక్కలు అలానే ఉండిపోయాయి. అధికారులు సైతం అటువైపు కన్నెత్తి చూడటంలేదు. అధికారులు స్పందించి నాటిన మొక్కల వద్ద పరిసరాలు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు..

అధికారుల నిర్లక్ష్యంతోనే హరితహారం మొక్కలు చనిపోతున్నాయి. సంవత్సరం కింద నాటిన మొక్కలు ఇప్పటికీ అలానే ఉన్నాయి. నాటిన మొక్కల్లోంచి కొన్ని మొక్కలు చనిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కల సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలి. –లింగం, గూపన్‌పల్లి

క్లుప్తంగా

కష్టజీవుల రాజ్యం రావాలి



నిజామాబాద్ సిటీ: కష్టజీవుల రాజ్యం వస్తేనే ప్రజల సమస్యలు తీరుతాయని, పేదలు సంతోషంగా జీవిస్తారని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. నగరంలో ఆదివారం పార్టీ శాఖ మహాసభ నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ.. పేదలందరూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా పోరాటాలు నిర్వహించి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను గద్దెదించాలని పిలుపునిచ్చారు. నాయకులు అలీ భాయ్, రిజ్వాన్, పర్వీన్, సుజాత, రజియా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పూలాంగ్ వాగును కాపాడండి



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పూలాంగ్‌వాగును కబ్జాదారుల నుంచి కాపాడాలని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు కోరారు. ఈమేరకు ఆదివారం ఆయన పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లాలో కూడా హైడ్రా తరహాలోనే వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కోరారు.

కనీస వేతనం అమలు చేయాలి

నిజామాబాద్ సిటీ: ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని బీఎల్‌టీయూ నాయకుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బహుజన బీడీ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహుజన కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని మండిపడ్డారు. నాయకులు రాజేందర్, సయ్యద్, గంగా శంకర్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుల నిర్మూలనపై సదస్సు



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో ఆదివారం న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కుల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. నగర కార్యదర్శి నీలం సాయిబాబా మాట్లాడుతూ.. విప్లవ ఉద్యోమాలతోనే కుల నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. నాయకులు పరుచూరి శ్రీధర్, రవి, శివకుమార్, రమేష్, శంకర్, సరిత పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ రూరల్: ఇందూరు జిల్లా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నగరంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంజి సాయన్న, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణగౌడ్, ఆంజనేయులు, రాకేష్ రెడ్డి, రాజన్న, తుమ్మ ప్రసన్న, తులసీదాస్, కోశాధికారిగా గంగాధర్, కార్యాలయ ప్రభారీగా భరత్, యజ్ఞ ప్రభారిగా కత్తి వేదమిత్ర, యోగ విస్తారక్‌గా ఎక్కొండ ప్రభాకర్, యోగ సందేశ్ ప్రభారీగా దొండి జయ రాజ్, సంవాద్ ప్రభారిగా సుదర్శన్ గుప్తా ఎన్నికయ్యారు. ట్రస్ట్ ప్రతినిధులు నందనం కృపాకర్, గంగాధర్, బుచ్చన్న, లింబాద్రి, రంజిత్, ప్రవీణ్‌కుమార్, మురళీధర్ ఆర్య, విజయ్‌కుమార్ ఆర్య, కిషన్ ఉన్నారు.

పార్టీ సభ్యత్వ నమోదు చురుగ్గా చేపట్టాలి



జక్రాన్‌పల్లి: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా చేపట్టాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారీ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వ నమోదుపై ముఖ్య నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నాయకులు తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌నాయక్, మోహన్‌నాయక్, సంజీవ్‌గౌడ్, అమర్‌జీవన్, కార్తీక్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం



నగరంలో 2కె రన్ నిర్వహిస్తున్న వైద్యులు



పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నిజామాబాద్‌నాగారం: నగరంలో ఆదివారం ప్రపంచ హృదయ (గుండె) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. అలాగే గుండె జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు జీవన్‌రావు, రాజేంద్రప్రసాద్, వెంకట రమణ, సందీప్ రావు, రవి కిరణ్, సిబ్బంది స్వామి, వినయ్ కుమార్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల ప్రోత్సాహానికి మానాల ట్రస్టు చేయూత

కమ్మర్‌పల్లి: మండలంలో క్రీడల ప్రోత్సాహానికి మానాల ట్రస్ట్ ద్వారా సహాయం అందజేస్తామని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి వెల్లడించారు. కమ్మర్‌పల్లి మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన మండల అంతర పాఠశాలల క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రాబోయే ఐదు సంవత్సరాలు క్రీడల నిర్వహణ కోసం నిర్వాహకులకు రూ. 25వేలు, ఛాంపియన్‌గా నిలిచిన జట్టుకు రూ.10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 5వేలు బహుమతిగా మానాల ట్రస్టు ద్వారా అందిస్తామని ప్రకటించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,335	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	35	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	60	90	దోసకాయ	40	60
దొండ	40	60	ఆలుగడ్డ	40	60
బీర్నిసు	60	90	గోబిగడ్డ	25	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	80
వంకాయ	40	60	బీట్‌రూట్	45	75
పాలకూర	50	90	కరివేపాకు	50	75
మెంతికూర	90	140	చామగడ్డ	50	75
కొత్తిమీర	60	90	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

పీసీసీ అధ్యక్షుడికి ఘన స్వాగతం పలుకుదాం



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఖలీల్‌వాడి: పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అక్టోబర్ 4న జిల్లాకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి ఘన స్వాగతం పలకాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో 4న మహేష్ కుమార్ గౌడ్ తలపెడుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీయేనని బీఆర్‌ఎస్ ముగిసిన అధ్యాయం లాంటిదన్నారు. నాయకులు వినయ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, కాసుల బాల్‌రాజ్, మానాల మోహన్ రెడ్డి, తాహెర్ బీన్ హందాన్, గడుగు గంగాధర్, కేశవేణు, ముప్పాగంగారెడ్డి, సయ్యద్ కైసర్ పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తికి రాజ్యాంగ ఫలాలు అందించడమే లక్ష్యం



హెల్త్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: దేశంలోని ప్రతి వ్యక్తికి రాజ్యాంగ ఫలాలు అందించడమే బీజేపీ ముఖ్య లక్ష్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఖిల్లా రామ్‌మందిర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలనే సంకల్పంతో ప్రధాని మోదీ అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, పుట్ట వీరేందర్, శ్రీనివాస్, రామడుగు భగత్, పోలీస్ శ్రీనివాస్, ఇందూరు నరేష్, కిట్టు, మఠం పవన్, ఆనంద్, పవన్ ముందాడ, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడాపోటీలు



ఖోఖో ఆడుతున్న బాలికలు



వాలీబాల్ ఆడుతున్న బాలురు

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో మండలస్థాయి అంతర పాఠశాలల క్రీడాపోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఆదివారం విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు.ఎంఈవో రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్బన్న, హెచ్‌ఎంలు,పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

ఘనంగా ఊర పండుగ



గన్నారంలో పూజలు చేస్తున్న ప్రజలు



ముదక్‌పల్లిలో..

మోపాల్/ఇందల్వాయి: మోపాల్ మండలం ముదక్‌పల్లిలో, ఇందల్వాయి మండలం నల్లవెల్లి,గన్నారం, గౌరారం గ్రామాల్లో ఆదివారం స్థానిక వీడీసీల ఆధ్వర్యంలో ఆదివారం ఊర పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామ దేవతల విగ్రహాలను ఊరేగించి, భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. అలాగే బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, వీడీసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

తూంపల్లిలో వైద్య శిబిరం



సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రతిభ ఆస్పత్రి, గిరిజ కంటి ఆస్పత్రి వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందచేశారు. ఏఎస్సై బాల్‌సింగ్, వీడీసీ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వృద్ధుల ఆదివారం

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ సీఎస్‌ఐ వెస్లీ చర్చిలో వృద్ధుల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధులను చర్చి ప్రతినిధులు సన్మానించారు. వృద్ధులు ఆలపించిన ప్రత్యేక గీతం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. జాన్సన్, పద్మారావు, ప్రభాకర్, మహేందర్, సురేందర్, జాన్‌బాబు, భూమన్న, ఇందిర, శిరీష, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీ పరీక్ష



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో ఆదివారం తపాలా శాఖ ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన జనరల్ నాలెడ్జి పరీక్షను నిర్వహించారు. ఈసందర్భంగా తపాలా శాఖ అధికారి సుష్మా బెనర్జీ, పోస్టు మాస్టర్లు నవీన్, సృజన్, నితిన్ రెడ్డి, గోపాల్, లింగం, రవి, నరేందర్, ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



మోపాల్: మండలంలోని మంచిప్ప జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెజ్లింగ్ ఉమ్మడి జిల్లా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. మొత్తం 250మందికిపైగా బాలబాలికలు పోటీల్లో పాల్గొనగా, 40 మంది గోల్డ్‌మెడల్, మరో 40 మంది వెండి, కాంస్య పతకాల చొప్పున సాధించారు. గోల్డ్‌మెడల్ సాధించిన 40 మంది బాలబాలికలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశామని పీఈవో దేవేందర్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికలకు మహబూబ్‌నగర్‌లో అక్టోబర్ 3 నుంచి 5వరకు, బాలురకు హైదరాబాద్‌లో పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు ఎంఈవో గేమ్‌సింగ్, వీడీసీ అధ్యక్షుడు గోవూరు నరేష్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు సాయిలు, యువజన నాయకులు సాయిరాం, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



వెలమ సంఘ సమావేశం



నిజామాబాద్ రూరల్: హైదరాబాద్‌లో ఆదివారం ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెలమ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమనేని పాపరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు పాల్గొని, మాట్లాడారు. వెలమ సంఘం అభివృద్ధికి తగినంత సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను ఆదివారం ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జితేందర్ రెడ్డి కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో ఆదివారం బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి యెండల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామంలోని సీనియర్ నాయకులు భజరంగ్ హన్మాండ్లు నివాసంలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆయన పార్టీ నేతలతో కలిసి వీక్షించారు. నాయకులు నాగం సాయి లు, ప్రకాష్ పటేల్, మక్కయ్య, నాగనాథ్ పటే ల్, దిగంబర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల పండుగ



మంగళ్‌పాడ్‌లో బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న ప్రజలు

రెంజల్(బోధన్): మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం శ్రీ మహాలక్ష్మీ బోనాల పండుగను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. రెంజల్, బోర్గాం, దూపల్లి, సాటాపూర్ గ్రామాల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులాల వారీగా ఆయా దేవతలకు బోనాలను సమర్పించారు. గ్రామాల్లో డప్పు వాయిద్యాలతో ప్రధాన వీధుల మీదుగా బోనాల ఊరేగింపు నిర్వహించి, ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

ఎడపల్లి(బోధన్): మండలంలోని మంగల్‌పాడ్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుచప్పుల మధ్య ఊరేగింపు నిర్వహించారు. గ్రామ శివారులో గల గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

అలుగు పారుతున్న పెద్ద చెరువు



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ పెద్దచెరువు పూర్తిగా నిండి అలుగుపారుతోంది. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు అన్ని చెరువులు పూర్తిస్థాయిలో నిండగా, పెద్దచెరువు మాత్రం నిండలేదు. పెద్దచెరువుకు జక్రాన్‌పల్లి మండలం చింతలూరు పెద్దవాగు నుంచి వర్షాకాలంలో నీరు రావడానికి మాటుకాలువ ఉంది. కానీ కాలువ గైడ్‌వాల్ ధ్వంసం కావడంతో నీరు సరిగా రాలేదు. ఇటీవల రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి రూ.10 లక్షల నిధుల మంజూరు చేయించి గైడ్‌వాల్‌కు మరమ్మతులు చేయించడంతో వరద నీరు పచ్చలనడ్కుడ పెద్దచెరువుకు వస్తోంది. ఎట్టకేలకు చెరువు నిండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనికింద సుమారు 300 ఎకరాలకుపైగా ఆయకట్టు ఉంది. చెరువు నిండడంతో రబీ పంట సైతం సాగువుతుందని రైతులు పేర్కొంటున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 1.30 7.30 10.40
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం (తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

